విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 15, జూలై 2023

రైల్వే పట్టాల దగ్గర రహదారిని పున:ప్రారంభించాలి

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణం నూనెపల్లె ఓవర్ బ్రిడ్జి కింద బ్లాక్ చేసిన రైల్వే పట్టాల దగ్గర రహదారిని సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో పరిశీలన చేసి స్థానికులతో కొద్ది సేపు నిరసన తెలియజేయడం జరిగిందని సీపీఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్, సహాయ కార్యదర్శి జి.సోమన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్,ఏఐటీయూసీ నాయకులు రాజేంద్రరామయ్య తెలిపారు.మాట్లాడుతూ నూనెపల్లె ఓవర్ బ్రిడ్జి క్రింద వ్యాపారాలు చేసేవారు, స్కూళ్లకు పోయే పిల్లలు, కూలి నాలి చేసుకునేవారు,కాలనీవాసులు అటు ఇటు పోవాలంటే రైల్వే పట్టాలు దాటుకొని ఆ రహదారుల నుండి శతాబ్దాల కాలం నుండి నడిచేవారని, ఇప్పుడు ఏదో జరిగిందని ఒకరు చేసిన తప్పుకు రైల్వే అధికారులు వేల మందిని ఇబ్బందికి గురిచేసి వారి జీవనోపాధికి ఇబ్బంది చేయడం వారి కడుపులు కొట్టడమే అన్నారు. రైల్వే అధికారిపై దాడి చేసిన వారిని చట్టం విడిచి పెట్టదు, చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది కనుక రైల్వే అధికారులు కొట్టంలో ఎలుకలు పడ్డవని కొట్టాన్ని తగలబెట్టడం మంచిది కాదని, వెంటనే బ్లాక్ చేసిన రహదారిని పునర్ ప్రారంభించి ఆ ప్రాంత వాసులకు వ్యాపారులకు, స్కూళ్లకు పోయే పిల్లలకు, పాదచారులకు ఇబ్బంది లేకుండా చూడాలని సిపిఐ నాయకులు కోరారు.

ట్రిబుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థి

విశాలాంధ్ర - గడివేముల : ట్రిబుల్ ఐటీకి ఎంపికైన రాజరాజేశ్వరి పాఠశాల విద్యార్థి ఎంపికై నట్లు కరస్పాండెంట్ రామేశ్వరం రావు తెలిపారు. కరస్పాండెంట్ రామేశ్వరావు మాట్లాడుతూ మండల పరిధిలోని గని గ్రామసు ్వడైనా వెంకటాద్రి చిన్నతనం నుండి చాలా చురుకైనా వాడని, మా పాఠశాల విద్యార్థి ట్రిబుల్ ఐటీకి ఎంపికవడం చాలా సంతోషకరమ్మన్నారు. వెంకటాద్రి మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశీర్వదించారు.పాఠశాలలోని ఉపాధ్యాయులు వెంకటాద్రికి అభినందనలు తెలిపారు.

విద్యార్థిని కిడ్నాప్ విఫల యత్నం

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామంలో గల ఎల్లమ్మ పేటలో ఒక బాలిక కిడ్నాప్ విఫలయత్నం అయ్యా రు. శుక్రవారం యర్రగుంట్ల గ్రామంలోని గాయత్రి స్కూల్లో నాలుగవ తరగతి చదువు తున్న బాలికకు మత్తుమందు ఇచ్చి ఎల్లమ్మ పేటలోని ఒక మిద్దెపై కాళ్లు చేతులతో బంధించి పడవేశారని కాలనీ వాసులు తెలి పారు.కిడ్నాప్ చేసే సమయంలో కాలనీలో పబ్లిక్ కొళాయి ట్యాబ్‌లకు నీరు రావడంతో కాలనీలో మహిళలు నీళ్లు పట్టుకుంటూ జనసంచారం ఉండడం వల్ల వారు ఆ బాలికను ఎత్తుకొని వెళ్లకుండా మిద్దె పైకి వేసినట్లు సమాచారం. మిద్దె సమీపంలోని పశువుల పాకలో దాక్కొని మరికొంత సమయం వేసి చూసి తీసుకువెళ్లాలన్న సమయంలో మిద్దె పై ఉన్న బాలికకు శృహ వచ్చి చిన్నపాటి అరుపులు విని పైకి వెళ్లి చూడగా తాళ్లతో బంధించి ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కిడ్నాప్ సంఘటన యర్రగుంట్ల గ్రామంతో పాటు శిరివెళ్ల మండలంలో సంచలనంగా మారింది. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు.

ప్రైవేటు డిగ్రీ కళాశాలల బంద్ విజయవంతం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ తాలూకాలోని అన్ని ప్రైవేటు డిగ్రీ కళాశాల యాజమాన్యాలు శుక్రవారం నిర్వహించిన బంద్ విజయవంతమైంది. రాష్ట్రంలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాలల అసోసియేషన్ పిలుపుమేరకు ప్రైవేట్ డిగ్రీ కళాశాలల ఫీజుల తగ్గింపు నిరసనగా తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ హరినాథరావుకు వినతిపత్రం సమర్పించారు. అనంత డిగ్రీ కళాశాల అధినేత అనంత రామ సుబ్బారెడ్డి, కేవీ సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ జీవో నెంబర్ 22 కు వ్యతిరేకంగా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రైవేట్ డిగ్రీ కళాశాలలకు నిర్ణయించిన తక్కువ ఫీజులతో యాజమాన్యం మరియు సిబ్బంది బ్రతుకులు ప్రశ్నార్థకంగా మారయన్నారు. 2019-20 సంవత్సరంలో ప్రవేట్ డిగ్రీ కళాశాల ఫీజులు బీఎస్సీ, బీకాం కోర్సులకు రూ.18,500 ఉండేదని, బీఏ కోర్సు కు 15,900 ఉండేదన్నారు. కానీ ప్రస్తుతం బీఎస్సీకి 15,000, బీకాం కు 12,000, బి ఎ కు 11,000 గా నిర్ణయించడం జరిగిందన్నారు. అతి తక్కువ ఫీజులతో కళాశాలలను నిర్వహించడం దుర్లభమన్నారు. దీంతో ప్రతి ప్రైవేటు డిగ్రీ కళాశాలలో బోధన, బోధనేతర సిబ్బంది ఉపాధి కోల్పోతారన్నారు. కావున మా విన్నపాన్ని మన్నించి ప్రభుత్వం ఫీజులు పెంచాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కె వి సుబ్బారెడ్డి కళాశాల డైరెక్టర్ భూమా శ్రీనివాసరెడ్డి, ప్రజ్ఞ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శివరామిరెడ్డి, నరసాపురం రవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, బోధన, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న పాఠ్యపుస్తకాలను అందించండి

విశాలాంధ్ర- నందికొట్కూరు : రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అందించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మహానంది డిమాండ్ చేశారు.శుక్రవారం నందికొట్కూరు పట్టణంలోని ఏఐఎస్ఎఫ్ తాలూకా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలల ఉన్నత పాఠశాల ముందు విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు గెలుస్తున్న ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలను అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని, పాఠ్యపుస్తకాలు లేకపోవడం వల్ల అధ్యాపకులు ఏ విధంగా పాఠాలు బోధిస్తారని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి విద్యార్థులకు 40% ఇంకా పాఠ్యపుస్తకాలు రావాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు విద్యారంగానికి పెద్ద పీట వేస్తామని చెపుతూనే మరోపక్క పాఠ్యపుస్తకాలు మంజూరు చెయ్యలేకపోవడం విడ్డూరంగా ఉందని విద్యార్థు లకు ఇచ్చే రెండు జతల యూనిఫాం కు కుట్టుకూలీ మాత్రం 300రూపాయలుగా అతి తక్కువ కూలి ఇవ్వడం ఎంతవరకు సమంజసమని 300రూపాయలకు ఏ విధంగా రెండు జతల యూని ఫామ్ కుట్టించుకుంటారని మండిపడ్డారు. పేద విద్యార్థులపై చిన్న చూపు చూడకుండా వారికి రావలసిన సౌకర్యాలను తక్షణమే కల్పించాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ఆధ్వర్యంలోఉద్యమాలునిర్వహిస్తామని హెచ్చరించారు.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

విశాలాంధ్ర - చాగలమర్రి : ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని చాగలమర్రి మండలం చింతలచెరువు గ్రామ సచివాలయ అధికారులను, సిబ్బందిని, గ్రామ వాలంటీర్లను జడ్పిటిసి లక్ష్మీదేవి, వైయస్సార్ కాంగ్రెస్ మండల కన్వీనర్ కుమార్ రెడ్డిలు కోరారు. శుక్రవారం వారు గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి ప్రజా సమస్యలపై సిబ్బందితో చర్చించారు ముఖ్యంగా శనివారం నుండి సచివాలయంలో ప్రారంభమయ్యే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జడ్పిటిసి లక్ష్మీదేవి వైసీపీ మండల కన్వీనర్ కుమార్ రెడ్డిలను ఎంపీటీసీ రాజేశ్వరి దంపతులు ఘనంగా సన్మానించి అనంతరం ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు బచ్చు సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర రెడ్డి, గణపతి రెడ్డి, ఎద్దుల లక్ష్మిరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, బత్తల నాగరాజు, నాగ మునిరెడ్డి , బాల మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - నంద్యాల : గోస్పాడు మండలం చింతకుంట్ల గ్రామంలో 124వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి పాల్గొని గ్రామంలో ఉన్న లబ్ధిదారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను గడపగడపకు తిరుగుతూ అర్హులైన వారికి అందించడం జరిగింది. గ్రామాల్లో వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ అభివృద్ధిని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందుకు తీసుకెళ్తున్నారని వచ్చే ఎన్నికలలో కూడా వైఎస్ఆర్ ప్రభుత్వానికి అండగా నిలుస్తామని గ్రామ ప్రజలు ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డికి తెలియజేశారు. ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంలో ప్రతి పేద వాడికి మెరుగైన సేవలు అందించటం ద్వారా పేదప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల యోగక్షేమాలు తెలుసుకొని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు గురించి ప్రజలను అడగడం జరిగిందన్నారు.మార్కెట్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, గోస్పాడు మండల సచివాలయ కన్వీనర్ పిపి రాజశేఖర్ రెడ్డి, జడ్పిటిసి ఆర్థర్ సైమన్, గ్రామ సర్పంచ్ మల్లేశ్వరి, ఎంపీటీసీ మహేశ్వరమ్మ, గ్రామ వైసిపి నాయకులు నాగేశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బసవేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి

విశాలాంధ్ర - ప్యాపిలి : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నభోన పథకం అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యప్రతాప్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఎ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలని అలాగే విద్యార్థులకు పుస్తకాలను ఉచితంగా ఇవ్వాలని ఏఐఎస్ఎఫ ఆధ్వర్యంలో బస్టాండ్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి సూర్య ప్రతాప్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయగా ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పేద విద్యార్థుల కడుపులు కొట్టి మధ్యాహ్న భోజన పథకాన్ని తీసేయడం దుర్మార్గపు చర్య అని ఆయన విమర్శించారు.రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్నటువంటి అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలనీ, విద్యార్థులకు మౌలిక సదుపాయాలను, తాగునీటి సమస్యలను పరిష్కరించాలని, మరుగుదొడ్లను కట్టించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ప్యాపిలి మండల సమితి నాయకులు ప్యాపిలి మండల కార్యదర్శి శివ సూర్య, మండల ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్, వంశి వరప్రసాద్, శివ కేశవ, పెద్ద బంగారప్ప, శివ ప్రసాద్, నబి రసూల్, తదితరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆయిల్ ప్యాకెట్ల దందా చేసినట్లు నిరూపించగలవా ?

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : పట్టణంలోని షాదిఖానా,ఆయిల ప్యాకెట్ల వ్యవహారంపై బస్సు యాత్ర లో టీడీపీ ఇంచార్జి ధర్మారం సుబ్బారెడ్డి చేసిన వ్యాఖ్యలను ముస్లిం సోదరులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ముస్లిం ఉర్దూ యూనివర్సిటీ కమిటీ సభ్యులు ముర్తుజావలి,అల్తాఫ్ అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ 1955 లో బీపీ శేషారెడ్డి ప్రజలకు విద్య,వైద్యం,గుళ్ళు వంటి ఎన్నో మౌలిక వసతులు కల్పించి,సౌకర్యవంతమైన పాలన అందించిన మహానుభావుడు కాబట్టే మా అందరి సమ్మతితో ఆయన పేరు పెట్టుకున్నామని,అలాగే ఆయన హయాంలో కట్టించిన శేషారెడ్డి ఉన్నత పాఠశాల అదే పేరుతో ప్రస్తుతం విద్యావ్యవస్థలు నడుపుతున్నారని ఈ విషయాలపై ధర్మారం అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.తనపై ఆయిల్ ప్యాకెట్ల దందా చేసినట్లు అనవసర ఆరోపణలు టీడీపీ ఇంచార్జి చేస్తున్నారని నేను ఎక్కడా పెట్టుబడులు పెట్టిన దాఖలాలు లేవని,తనకు కేవలం రెండు సెంట్ల ఇండ్లు, ఈ మధ్యనే ఆల్టో కారు తెచ్చుకున్నానని,దాన్ని కూడా లోన్ రూపంలో దిద్దుతున్నానని,ఈ దందా కు పాల్పడినట్లు నిరూపించగలవా?అంటూనే నీలాగా తక్కువ కాలంలోనే విలాసవంతమైన జీవితాన్ని గడవడం లేదని ప్రతిఘటించారు.ఈసమావేశంలో సాదిక్ హుసేన్, సత్తార్,నజీర్ ,అహమ్మద్ హుసేన్, సందాని, అబ్దుల్లా, షఫీ, ముస్తఫా, ఖాజా, అజం, పాల్గొన్నారు.

విత్తన పథకం కింద 11 యూనిట్లు మంజూరు

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు రైతు భరోసా కేంద్రం నందు శుక్రవారం జులై నెల మండల వ్యవసాయ సలహా మండలి సమావేశము నిర్వహించడం జరిగింది, ఈ సమావేశానికి మండల వ్యవసాయ అధికారి,సెరికల్చర్, ఫిషరీస్ డిపార్ట్మెంట్, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మరియు సభ్యులు హాజరయ్యారు. రైతులకు వ్యక్తిగత ట్రాక్టర్లు మరియు వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ పై ఇవ్వాలని సభ్యులు కోరడం జరిగింది, మండల వ్యవసాధికారి పవన్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని కౌలు రైతులు కౌలు గుర్తింపు కార్డుల కొరకు వీఆర్వోల వద్ద అర్జీ పెట్టుకోవాలని కోరడమైనది. గ్రామీణ విత్తన పథకం కింద వెలుగోడు మండలానికి 11 యూనిట్లు మంజూరు అయినట్లు చెప్పారు. వరి విత్తనాలను రైతులకు పంపిణీ చేయడమైనదని తెలిపారు. అలాగే మండలంలో ఉద్యాన పంటలు వేసిన రైతులు హార్టికల్చర్ డిపార్ట్మెంట్ ద్వారా వేసిన పంటలకు మళ్ళీ పాత తోట పునరుద్ధరణ పథకము కొరకు నమోదు చేసుకోని రుణాలు పొందాలని తెలియజేశారు. సెరికల్చర్ టెక్నికల్ ఆఫీసర్ రాజశేఖర్,వెటర్నరీ డాక్టర్ సుధాకర్ రెడ్డి, ఏఈఓ సుధారాణి, ,వీఏఏ శివా,రామకృష్ణ, వలి,మత్స్యశాఖ సిబ్బంది విజయ్ కుమార్, మండల వ్యవసాయ సలహా మండలి సభ్యులు రామాంజనేయులు, మునిస్వామి, అంబాల రామకృష్ణారెడ్డి,వెంకటేశ్వర్లు, రామకృష్ణుడు, గోవర్ధన్ రెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.

గోరుముద్ద పథకం మెస్ చార్జీలు పెంచాలి

విశాలాంధ్ర-డోన్ : జగనన్న గోరుముద్ద పథకం మెస్ చార్జీలు పెంచాలని ఏపీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా నాయకులు అబ్బాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పట్టణంలో ఆయా పాఠశాలలలో మధ్యాహ్న భోజనం కార్మికులను కలిశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి కార్మికులకు ఏ ఒక్క రూపాయి ఈ ప్రభుత్వంలో వేతనాలు పెరగలేదన్నారు. 2019 ఫిబ్రవరిలో పెరిగిన వేతనాలనే ఈ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.మెస్ చార్జీలు పెంచకుండా జగనన్న గోరుముద్ద పథకంతో రకరకాల వంటలు విద్యార్థులకు వడ్డించాలంటే ఏ విధంగా సాధ్యమవుతుందన్నారు. దీనికి తగ్గట్టుగా మెస్ ఛార్జీలు పెంచకపోవడం వల్ల కార్మికులపై తీవ్ర భారం పడుతుందని మహిళా కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతూ ఈ పథకాన్ని కొనసాగిస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ నాయకులు, అధికారుల ఒత్తిడి తట్టుకోలేక మానసిక ఆందోళనలో మహిళా కార్మికులు పనిచేస్తున్నారని వారన్నారు. ఈ పథకం పేరు గొప్ప ఊరు..... దిబ్బ అన్న చందంగా మారిందన్నారు. కనీసం మౌలిక వసతులు లేవన్నారు. వంట సామాగ్రి, వంటగ్యాస్ ఉచితంగా ఇవ్వాలని , పెరిగిన కూరగాయలు నిత్యవసర వస్తువులు ప్రభుత్వమే పాఠశాలలకు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఇంత విపరీతంగా అన్ని రకాల వస్తువులు పెరిగితే మెస్ ఛార్జీలు పెంచకుండా 7 రూ"లకు ఒక పూట భోజనం వడ్డించాలంటే ఏ విధంగా సాధ్యమవుతుంది అన్నారు. ఈ విధానం వల్ల మహిళా సంక్షేమానికి తూట్లు పొడుస్తున్నారన్నారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఆలోచించి "జగనన్న గోరుముద్ద"పథకానికి మేస్చార్జిలు పెంచి,కార్మికుల వేతనాలు పెంపుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో మిడ్ డే మిల్ జిల్లా కార్యాలయందగ్గర ఆందోళనకు సిద్ధపడతామని వారు హెచ్చరించారు.

బనగానపల్లి : రాష్ట్రవ్యాప్తంగా 85వేల మంది పనిచేసే "జగనన్న గోరుముద్ద" పథకం కార్మికులకు ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాల వల్ల మెస్ చార్జీలు పెంచాలని ఏపీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు డి.బాలకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మద్యహ్నభోజనం పథకం కారి ్మకులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తువులు పరిగణలోకి తీసుకోకుండా జగనన్న గోరుముద్ద పథకం అమలు చేయాలని ఒత్తిడి చేస్తూ వారిని మానసిక ఆందోళనకు గురి చేస్తున్నారని, తక్షణమే విద్యార్థి మెస్ ఛార్జీలు, కార్మికుల వేతనాలు పెంచాలని లేనిపక్షంలో ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని మిడ్ డే మిల్ డైరెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. బనగానపల్లెమండలంలోని గ్రామాల్లో పర్యటించి మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మధ్యాహ్న భోజన కార్మికులు జరీనా మాబునిస ఖాదర్ పాల్గొన్నారు.

జగనన్న గోరుముద్ద పథకం కార్మికుల సంక్షేమానికి తూట్లు

జూపాడుబంగ్లా : మెస్ చార్జీలు పెంచకుండా, పెరిగిన నిత్యావసర వస్తువులు పరిగణలోకి తీసుకో కుండా జగనన్న గోరుముద్ద పథకం అమలు చేయాలని కార్మికులపై ఒత్తిడి చేస్తూ వారిని మానసిక ఆందోళనకు గురి చేస్తున్నారని, తక్షణమే విద్యార్థి మెస్ ఛార్జీలు, కార్మికుల వేతనాలు పెంచాలని లేనిపక్షంలో ప్రత్యక్ష పోరాటా నికి దిగుతామని మిడ్ డే మిల్ డైరెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని ఏపీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్ బాబు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం జూపాడు బంగ్లా మండలం లోని గ్రామాల్లో పర్యటించి మధ్యాహ్న భోజన పథకం లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను అడిగి వారు తెలుసుకున్నారు. రమేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 85వేల మంది పనిచేసే జగనన్న గోరుముద్ద పథకం కార్మికులకు ప్ర భుత్వం తీసు కున్న నిర్ణయాల వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని విమర్శిం చారు. కూరగా యలు, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని జగనన్న గోరుముద్ద పథకంలో రోజుకో వంటకం వండి పెట్టాలంటే మెస్ ఛార్జీలు పెంచకుండా మెనూ అమలు చేయడం సాధ్యం కానీ పరిస్థితి ఉందన్నారు..మిడ్ డే మిల్ డైరెక్టర్‌ని ఈ విషయంపై అనేకసార్లు కలిసి విన్నవించిన ఫలితం లేని పరిస్థితి ఉందన్నారు.ఒక విద్యార్థికి ఆరు నుండి 8రూపాయలలో ఒక పూట భోజనం ఎలా అందుత ుందని వారు ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో పెంచిన 2000 రూపాయలను ఈ ప్రభుత్వ అమలు చేస్తుందని ఈ ప్రభుత్వం కార్మికులకు చేసిందేమీ లేదన్నారు. మెస్ చార్జీలు పెంపు, వేతనాల పెంపు కై అన్ని కార్మిక విద్యార్థి సంఘాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. యూనియన్ నాయకులు సుబ్బరాయుడు, రియాజ్, కార్మికులు నాగలక్ష్మి, రవణమ్మ పాల్గొన్నారు.

ముగిసిన ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు

విశాలాంధ్ర - అవుకు : మండలంలోని కొండమ నాయన పల్లి గ్రామంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు శుక్రవారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ అధ్యక్షులు మల్లు వెంకట్ రెడ్డి హాజరయ్యారు. గ్రామంలోని రామాలయం నందు ముగింపు రోజున గోపూజ కుంకుమార్చన తదితర కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ధర్మం యొక్క విశిష్టతను వివరించారు. దైవం ధర్మ రూపంలో ఉన్నాడని తెలిసి ధర్మ జీవనాన్ని సాగిస్తే అది ధర్మ రూపంలో ఉన్న దైవాన్ని ఆరాధించినట్లే అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎం శ్రీనివాసరెడ్డి, గ్రామ పెద్దలు నారాయణరెడ్డి, వైవి శివారెడ్డి, వై శ్రీనివాసరెడ్డి, విశ్వనాథరెడ్డి, నడిపి శివారెడ్డి, జూనూతల మాజీ సర్పంచ్ వి భాస్కర్ రెడ్డి, బోయ జయరాముడు, జయమ్మ, ఎరుకలి బాల సుంకన్న, బోయ నాగేంద్రుడు, ఎం ప్రకాష్ రెడ్డి, లక్ష్మీదేవి, వెలుగు సూర్యుడు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

మహాశక్తి చైతన్య రథం ప్రత్యేక వాహనం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : మహిళల కోసం మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చిన మహాశక్తి పథకాల పట్ల ఉన్న ఏపీ మహిళలలో ఉన్న మహా జోష్ ఇది. ఈ పథకాల పట్ల ప్రజల్లో అవగాహన కలిగించడానికి మహాశక్తి చైతన్య రథంను శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనం సిద్ధం చేశారు.

మహాశక్తి వాహనాల లాంచింగ్‌లో మాజీ మంత్రి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : విజయవాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి మహాశక్తి వాహనాల లాంచింగ్ కార్యక్రమాన్ని శుక్రవారం తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.భూమా అఖిలప్రియ మాట్లాడుతూ మహా నాడులో నారా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మినీ మేనిఫెస్టో సంబంధించి ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం ఈ మహాశక్తి కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామం లోని ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు పథకాల గురించి వివరిస్తూ అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.రేపటి నుంచి ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట్ల సుజాతమ్మ, కౌన్సిలర్ పసల భారతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర - పగిద్యాల : సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలని ఏఐఎస్ఎఫ్ తాలూకా సహాయ కార్యదర్శి వినోద్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన పగిద్యాలలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ వసతి గృహాలు విద్యార్థులకు సమస్యలతో స్వాగతం పలుకుతున్నాయని విద్యాసంవత్సరం ప్రారంభమైన రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో హాస్టల్ గదులు బాత్రూమ్స్ పరిసర ప్రాంతాలు అపరిశుభ్రతలో ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఇచ్చే మెస్ చార్జీల వల్ల విద్యార్థులకు పౌష్టికమైన ఆహారం అందడం లేదని, సోనా మసూరు బియ్యం పంపిణీ చేయాలని, విద్యార్థులకు రాత్రి వేళలో నిర్మించడానికి బంకర్ బెడ్స్‌ను అందించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగామెస్,కాస్మొటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. నాడు నేడు పథకం ద్వారా ఆయా హాస్టళ్ళ ను అధినికరించి పూర్తిగా మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 18న నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మహా ధర్నాలో హాస్టల్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

అన్నదాతలకు అండగా ఆర్బికేలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : సాగులో శిక్షణతరగతులు సలహాలు ఇవ్వడంతో పాటు వ్యవసాయ సేవలు అందించడంలో ఆర్బికేలు రైతులకు అండగా ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి మోహన రావు అన్నారు. శుక్రవారం మండలంలోని కొలిమిగుండ్ల,ఇటిక్యాల గ్రామాల రైతు భరోసా కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్ బి కే లోని స్టాక్ ను తనిఖీ చేసి రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్బికేల ద్వారా రైతులకు ఎరువులు విత్తనాలుపురుగుమందులు అందించడం జరుగుతుందని తెలిపారు. సాగులో మెలకువలు,ఆధునిక యంత్రాలు వలన కలుగు ఉపయోగాలపట్ల రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతుల సంక్షేమ అభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నదని వాటిని అందెల ఆర్బికే అధికారులు చూడాలన్నారు. వీరి వెంట వి ఏ ఏ లు సుబ్రహ్మణ్యం, భాష తదితరులు ఉన్నారు.

పర్యాటక కేంద్రాలుగా గుర్తించి అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు నియోజకవర్గంలోని పోతిరెడ్డిపాడు,రోళ్ళపాడు,సంగమేశ్వరంలను పర్యాటక కేంద్రాలుగా గుర్తించి అభివృద్ధి చేయాలని రాష్ట్ర క్రీడా, పర్యాటక శాఖ మంత్రి శ్రీమతి రోజా గారికి సీపీఐ జిల్లా నాయకులు వి.రఘురాం మూర్తి, ఎం.రమేష్ బాబులు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నందికొట్కూరు ప్రాంతానికి వస్తున్న మంత్రి ఈ విషయం పై స్పందించాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలనుండి నందికొట్కూరు నియోజకవర్గం అభివృద్ధిలో వెనకబాటుకు గురవుతుందన్నారు. అన్ని ఉన్న అభివృద్ధి కనిపించడం లేదన్నారు.రోళ్లపాడు ప్రాంతం లో బట్టమేక, జింకల కేంద్రానికి ప్రసిద్ధి అన్నారు.అలాంటి ప్రాంతం వందలాది ఎకరాలు భూములు కలిగి ఉందని అన్ని రకాల జంతు సంపద కు నిలయంగా ఉన్న ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా గుర్తిస్తే ప్రభుత్వం నకు ఆదాయం తో పాటు రోళ్లపాడు అబయ్యారణ్యం అభివృద్ధి చెందుతుందన్నారు.రాయలసీమ ప్రజల సాగు, త్రాగు నీటికి తలమనికం చేపల కేంద్రానికి నిలయమైన పోతిరెడ్డి పాడును ఫిస్ యార్డ్ ఏర్పాటు చేసి పర్యటక కేంద్రంగా గుర్తించి అభివృద్ధి చేయాలన్నారు. కావున ఇప్పుడే రాష్ట్ర ప్రభుత్వం పర్యటక కేంద్రాలుగా గుర్తించాలని రాష్ట్రనికి సాగునిటీ జీవనాడి అయిన నందికొట్కూరు ప్రాంత అభివృద్ధి కి తోడ్పాడాలని పర్యాటక శాఖ మంత్రికి సీపీఐగా విన్నవిస్తున్నట్లు వారు తెలిపారు.

ఆవుల మేతకు అటవీశాఖ బ్రేక్



విశాలాంధ్ర - వెలుగోడు : పట్టణంలో ని గట్టు తాండ, సి.పి.నగర్ కు చెందిన ఆవుల కాపరులు శుక్రవారం రిజర్వాయర్ సమీపాన తమ నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలోని ఆవుల కాపరులు ఆవులను అడవి లోనికి వెళ్ళి ఆవులు మేపుకోవడానికి వీలులేదంటూ ఇబ్బందులకు ఫారెస్ట్ అధికారులు గురిచేయడమే కారణం. అమృతం లాంటి పాల పదార్థాలను ఇచ్చే ఆవులను మాత్రం మేపుకోవడానికి వాటిని అభివృద్ధి చేసుకోవటానికి ఫారెస్ట్ అధికారులు అడ్డంకులు కల్పిస్తున్నారు.ఆవులను మేపుకోవటానికి , పెంచుకోవడానికి నానా ఆంక్షలు విధిస్తున్నారు. పూర్వం ఎప్పటినుంచో ఆవులే జీవనోపాధిగా చేసుకుని జీవనం సాగిస్తున్న గిరిజన సుగాలీలను, మేదరులను మాత్రం మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఆవుల నోటికాడి కూడు తీసేస్తున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ను వెంటనే సస్పెండ్ చేయాలి అని డిమాండ్ చేస్తున్నారు. దయచేసి మా వృత్తిని అడ్డుకునే విధంగా అధికారులు చేయవద్ద ని కోరారు. అడవులను కాపాడే గిరిజనులను అడవుల నుంచి దూరం చేయడానికి ప్రయత్నించకండి అని ఫారెస్ట్ అధికారులను కోరారు. ఈ విషయం పై ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి చరవాణి ద్వారా అటవీ అధికారులతో సంప్రదింపులు చేశారు. వెలుగోడు మేజర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వేల్పుల జయ పాల్, మండల వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి కసారపు రామ్మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ కొడావత్ శంకర్ నాయక్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సక్రు నాయక్ , రెడ్డి నాయక్, రైతు సంఘం అధ్యక్షులు తెలుగు రమణ, వార్డు మెంబర్ నారాయణ, నాగేశ్వర్ నాయక్, సచివాలయం కన్వీనర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, శనివారం 15, జూలై 2023

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : స్థానిక బుధవారం పేట లోని ఆదరణ డేకేర్ సెంటర్‌లో శుక్ర వారం వృద్ధులకు శంకర్ శర్మ ఆర్థిక సాయంతో దుప్పట్లు ఆయన చేతుల మీదుగా అందించారు. డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ సీజన్లో మార్పులను వస్తున్నాయని,నిరుపేదలైన వృద్ధులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాకాల సమ యంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, నీటిని వేడి చేసి కాచి తాగితే ఆరోగ్య సమస్యలు రావు అన్నారు. రాబోతున్న చలి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వృద్ధులకు దుప్పట్లు అందించడం జరిగిందన్నారు.వృద్ధులకు నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని నా శక్తి కొలది కొద్దో గొప్పో సమాజానికి సహాయం చేసే కార్యక్రమం కాబట్టి చేతనైనంత సహాయం చేయాలనేదినాకోరిక అన్నారు. సంస్థ నిర్వాహకులురంజిత్‌కుమార్ మాట్లాడు తూ సమాజంలో ఎంతో మంది ధనికులు ఉన్నారని, కానీ డాక్టర్ శంకర్‌శర్మ ఉదారమైన మనసుతో ఎన్నో కార్యక్రమాలు మాలాంటి వారికి సహాయం అందిస్తూ ఉన్నారనికొనియాడారు.సంస్థప్రతినిధులు,వృద్ధులు పాల్గొన్నారు.

కుడి,ఎడమ కాలువ పనులను పూర్తి చేయాలి

విశాలాంధ్ర- పత్తికొండ : పందికోన, కొత్తపల్లి రిజర్వాయర్ కింద ఉన్న కుడి, ఎడమ కాలువ పనులను పూర్తిచేసి తక్షణమే పంట కాలువలకు నీళ్లు అందించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో తెలుగుదేశం, లోక్ సత్తా, సిపిఎం, జనసేన, కాంగ్రెస్ పార్టీల నాయకులతో కలిసి కుడి, ఎడమ కాలువలను పరిశీలించడం జరిగింది. పి.రామచంద్రయ్య, తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రామానాయుడు, లోక్ సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు ఆనందాచారిలు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెలన్నర పూర్తి కావస్తున్న ఇంతవరకు వర్షం జాడ లేదని,ప్రభుత్వం తక్షణమే స్పందించిపంటలు సాగు చేసేందుకు రక్షిత నీటి తడులను అందించాలని డిమాండ్ చేశారు.పత్తికొండ, ఆలూరు నియోజక వర్గాలు, పూర్తిగా వెనుకబడిన ప్రాంతాలని, సరైనవర్షాలు కురవక జీవనోపాధి కోసం ప్రజలు సుదూర ప్రాంతాలకు వలసలు పోతారని, వలసలను నివారించేందుకు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి పంట పొలాలకు సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు.కుడి, ఎడమ కాలువ పనులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం 168కోట్లు మం జూరు చేయాలని డిమాండ్ చేశారు. పందికోన, కొత్తపల్లి రిజర్వాయర్ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి, 106 చెరువులకు నీళ్లు నింపాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులునబిరసూల్,పత్తికొండ, మద్దికేరమండలాల కార్యదర్శులు డి.రాజా సాహెబ్,నాగరాజు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు తిరుపాల్, అశోక్ కుమార్, లోక్ సత్తా నాయకులు జయరాం, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగార్జున రెడ్డి, సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఈరన్న,హనుమప్ప,నెట్టికంటయ్య, గిడ్డయ్యగౌడ్, జొహరాపురంకాశి,మద్దిలేటి, పెద్దయ్య, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి రుణాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : యువతకు స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేసి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్,డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ కుమార్‌కి వినతిపత్రం శుక్రవారం అందచేశారు.ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసులు, డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి మహేష్,నగర అధ్యక్ష కార్యదర్శులు బాబయ్య, బీసన్న నగర నాయ కులు హుస్సేన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు,మహేష్‌లు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నిరుద్యోగ యువతకు ఎలాంటి నోటిఫికేషన్లు ఇవ్వకపోవడమే కాకుండా గత ప్రభుత్వాలు ఇస్తున్న ఎస్సీ,ఎస్టీ ,బీసీ, కార్పొరేషన్ల ద్వారా బ్యాంకులు లింక్డ్ రుణాలు, ఎన్ఎస్ఎఫ్‌డిసి రుణాలు ఇవ్వకుండా యువతకు తీవ్ర అన్యాయం చేస్తుందని వారు విమర్శించారు. యువతకు నోటిఫికేషన్లు లేక గత నాలుగు సంవత్సరాల నుండి స్వయం ఉపాధి రుణాలు లేక ఉన్నత చదువులు చదివినటువంటి యువత ఉపాధి కోసం పొట్ట చేత పట్టుకొని ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నారని ఇవేవీ వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఏమైనది రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 56కులాలకు కుల కార్పొరేషన్‌లో ఏర్పాటు చేసి వాటికి చైర్మన్ లను డైరెక్టర్లను నియమించి రాజకీయ నిరుద్యోగులను సంతృప్తి పరచడం తప్ప రాష్ట్రంలో నిజమైన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని వారు విమర్శించారు. ప్రపంచ చరిత్రలో కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లుగా ఎన్నికయి ఒక్క అభివృద్ధి పని కూడా చేయకుండా ఒక యువకుడికి కూడా రుణాలు మంజూరు చేయకుండా పదవీకాలం పూర్తి చేసుకున్న వారు ఎవరన్నా ఉన్నారంటే అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 56కులాల చైర్మన్లా ఉంటారని వారు విమర్శించారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికైనా స్పందించి యువతకు స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేసి ఆర్థిక ఎదుగుదలకు పాటుపడాలని లేనిపక్షంలో 2024లో జరిగే ఎన్నికల్లో యువకులు తగిన గుణపాఠం చెప్తారని వారు హెచ్చరించారు.

అనుమతి లేని విత్తనాలు అమ్మితే చర్యలు

విశాలాంధ్ర - వెల్దుర్తి : అనుమతులేని విత్తనాలు రైతులకు అమ్మితే అట్టి వారిపై విత్తన చట్ట ప్రకారం చర్ల తీసుకొనబడునని మండల వ్యవసాయ అధికారి అక్బర్ బాషా అన్నారు. శుక్రవారం వెల్దుర్తి పట్టణంలోని బాలాజీ సీడ్స్ అండ్ వెబ్ సైట్స్ విత్తన దుకాణాలను తనిఖీలను చేపట్టారు. దుకాణాలలో ఉన్న స్టాక్ రిజిస్టర్లు బిల్ బుక్స్ ,స్టాక్ బోర్డ్సను తనిఖీలు చేపట్టారు. రైతులు ఎం ఆర్ పి ధర కంటే ఎక్కువకు విత్తనాలు కొనవద్దని ముఖ్యంగా డిమాండ్ ఉన్న పత్తి యూఎస్ 7067 ఆవని ఆముదము,నిర్మల్ 900రకాల విత్తనాలు కొన్న రైతులతో ధరల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతు సోదరులు విత్తనాలు కొనేటప్పుడు తప్పనిసరిగా ప్లాట్ నెంబర్, సమాచారాలన్నీ కనపరిచిన బిల్లు అడిగి తీసుకోవాలని అన్నారు.

కలుషిత నీటితో ప్రజల ప్రాణాలకు ముప్పు

విశాలాంధ్ర - చిప్పగిరి : ఆలూరు నియోజకవర్గం ప్రజలకు బాపురం రిజర్వాయర్ నుండి కలుషిత నీటి సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి చిప్పగిరి లక్ష్మీనారాయణ అన్నారు.శుక్రవారం ఆలూరు నియోజక వర్గంలోని బాపురం రిజర్వాయర్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి చిప్పగిరి లక్ష్మీనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోలహర్వి మండల పరిధిలోని బాపురం రిజర్వాయర్ నుండి ఆలూరు,ఆస్పరి,హోలహర్వి, చిప్పగిరి మండలాలలోనే ఆయా గ్రామాలకు మంచినీటిని సర్ఫర చేయడం జరుగుతుంది. అయితే ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం వల్లనో లేక ఆర్డబ్ల్యూఎస్ అధికారుల అలసత్వం వల్లనో గ్రామాలలో ప్రజలకు కుళాయిల ద్వారా సరఫరా చేసే నీటిని శుభ్రపరచకుండా అలాగే కలుషిత నీటిని సరఫరా చేయడం వల్ల అనారోగ్య బారిన పడి ఆస్పత్రి పాలవుతున్నారని అయినా అధికారులు మాత్రం చలనం లేదన్నారు. బాపూరం రిజర్వాయర్ నుండి ఫిల్టర్ బెడ్లు ఉపయోగించకుండా వర్షం నీటిని వచ్చిన దాన్ని వచ్చినట్లు వదలడం వల్ల చాలామంది ప్రజలు పక్షవాతం కు గురై అనారోగ్యంతో తల్లడిల్లుతున్నారని ఆయన అన్నారు.ఇప్పటికైనా సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ అధికారులు గ్రామా ల్లోని ప్రజలను దృష్టిలో ఉంచుకొని మంచినీటిని సరిపడా చేయాలని ఆయన తెలియజేశారు. చిప్పగిరి మండల అధ్యక్షులు దేకలహోలు మంజునాథ్, కాంగ్రెస్ నాయకులు కరెంటు గోవిందు, విజయ్ కుమా ర్, టిడిపి మాజీ ఎంపీటీసీ లక్ష్మీకాంత్,శంకర్ గౌడ్, ఎల్లప్ప, బాపురం వీరేష్, చిప్పగిరి వినోద్ కుమార్, రాంబాబు,నవీన్,గంగప్ప, వినీత్ పాల్గొన్నారు.

డెంగ్యూ మసోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర -దేవనకొండ రురల్ : మండలపరిది లోనితేర్నేకల్ గ్రామం లో ఫ్రైడ్రై సందర్భంగా డెంగ్యూ మాసోత్సవము సందర్భంగా హైస్కూలు విద్యార్థులతో గ్రామంలో ర్యాలి ని సబ్ యూని ట్ అధికారి సాయి బాబా గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్ ఆధ్యర్వములో జరవడం జరిగినది. ఇందులో దోమ పుట్ట రాదు- దోమ కుట్ట రాదు ,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. అని ప్రజలకు తెలియజేశారు. తర్వాత తేరు బజారు మానవ హారం ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధులు గుర్చి అవగాహన కల్పిం చారు. ఇందులో గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్ పిహెచ్‌సి సూపర్ వైజర్ ఈశ్వరయ్య శ్రీధర్ ఏఎన్‌యం లు, యం యల్ హెచ్‌పి లు ,ఆశలు పాల్గొన్నారు.

వేదవతి ప్రాజెక్ట్ నిర్మాణం 8 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించాలి

విశాలాంధ్ర - హొళగుంద : ఆలూరు నియోజకవర్గం లోని గుళ్యం వద్ద నిర్మించే వేదావతి ప్రాజెక్టును ఎనిమిది టీఎంసీల సామర్థ్యంతో నిర్మించాలని అలాగే భూములు కోల్పోయిన రైతులకు మెరుగైన నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బిగిడ్డయ్య డిమాండ్ చేశారు .ఎల్లార్తిలో శుక్రవారం మహాపాదయాత్ర ప్రారంభించారు. అనంతరం ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం ప్రజలకు సాగు త్రాగునీరు వెంటనే సరఫరా చేయాలని కోరారు. వేదవతి సాగునీటి ప్రాజెక్టు పరిధిలోకి ఆస్పరి మండలాన్ని చేర్చాలని డిమాండ్ చేశారు .ఆలూరు నియోజకవర్గం ప్రజలు తుంగభద్ర దిగువ కాలువపై ఆధారపడి ఉన్నప్పటికీ సాగు త్రాగునీరు కరువయ్యాయని ఆరోపించారు. వేదవతి ప్రాజెక్టు నిర్మాణానికి 1942 కోట్లు ఖర్చుతో ఆలూరు, హాలహర్వి, చిప్పగిరి, హొళగుంద మండలాలలోని 80వేల ఎకరాలకు సాగునీరు అందించడానికి అలాగే 253 గ్రామాల ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించవచ్చన్నారు .ముఖ్యమంత్రి వైయస్ జగన్ పాలనలో వేదావతి సాగునీటి ప్రాజెక్టు నిర్మాణానికి కాంట్రాక్టర్ 120కోట్ల రూపాయలతో పైప్ లైన్ నిర్మాణం చేపడితే బిల్లు లేకపోవడంతో పనులుఅర్ధాంతంగా ఆగిపోయాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం 16కోట్ల రూపాయలు ప్రాజెక్టు నిర్మాణానికి ఖర్చులు పెట్టి చేతులెత్తేసిందని ధ్వజమెత్తారు. భూములు కోల్పోయిన రైతులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరహారం అందించాలని డిమాండ్ చేశారు. ఆస్పరి మండలంలో ఎలాంటి సాగునీటి ప్రాజెక్టులు లేకపోవడంతో ప్రజలకు సాగు త్రాగునీరు కరువయ్యాయని ఆరోపించారు. వేదావతి ప్రాజెక్టు పరిధి లోకి ఆస్పరి మండలాన్ని చేర్చితే అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని అన్నారు. సాగునీరు సౌకర్యం లేక ప్రజలు వలస పోతున్నారని కరువు కాటకాలతో చాలా పీడితప్రాంతాలుగా ఆలూరు తాలూకా మారిపోయిందని ఆరోపించారు.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మజూరు జయరాం ఉన్నప్పటికీ వేదావతి ప్రాజెక్టు నిర్మాణానికి ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేశాడని దుయపద్దారు పాదయాత్ర లో జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి తిమ్మయ్య, ఆలూరు మండల సీపీఐ కార్యదర్శి రామాంజనేయులు,సీపీఐ కార్యవర్గ సమితి సభ్యులు కే భూపేష్ ,ఆలూరు తాలూకా సంఘం అధ్యక్షుడు హెూతూరప్ప, తాలూకా ఏఐటీయూసీ అధ్యక్షులు శివ, ఆస్పరి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు విరుపాక్షి, రైతు సంఘం తాలూకా అధ్యక్షుడు నాగేంద్రయ్య, హొలగుంద మండల సహ దర్శులు పెద్దా హై ట మారెప్ప ,రంగన్న,సీపీఐ నాయకులు మస్తాన్,ఎంకప్ప,నూరుల్లా ,ఇబ్రహీం,ఇనయతుల్లా, యూసుఫ్,మండల రైతు సంఘం అధ్యక్షుడు కృష్ణ ,జిల్లా మహిళా నాయకులు బసమ్మ,అంజినమ్మ,మున్ని,భూలక్ష్మి,ఆస్పరి మండలం రైతు సంఘం నాయకులు బ్రహ్మయ్య,ఆంజనేయ, ఉరుకుందప్ప,రంగన్న, బడేసాబ్,మహానంది, రామచంద్ర, సీపీఐ నాయకులు కార్యకర్తలు మహిళలు రైతులు పెద్ద సంఖ్యలో మహాయాత్రలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు కె.అజయ్ బాబు ప్రభుత్వంపై మండిపడ్డారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో మండల కార్యదర్శి కల్లుబావిరాజు అధ్యక్షతన మండల సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాయకులు కే.అజయ్ బాబు,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే.లక్ష్మిరెడ్డి,సీపీఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్‌లు పాల్గొని మాట్లాడుతూ .కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని,బిజెపి ప్రభుత్వం ప్రజలను పక్కదారి పట్టించడానికి ఉమ్మడి పౌరసత్వం సత్యాన్ని తీసుకొచ్చి (యుసిసి) శృతి చట్టాన్నిచ్చి ప్రజలను పక్కదారి పట్టిస్తుందన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు గ్యాస్,పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించడంలో పూర్తిగా విఫలం చెందారని ,ఇప్పటికే అనేకమంది నిరుద్యోగులు ఉద్యోగాలు లేక రోడ్డున పడుతున్నారన్నారు.రాష్ట్రంలో అతివృష్టి ,అనావృష్టి వల్ల గ్రామీణ ప్రాంతాలలో రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సౌకర్యం లేక ఉప్పునీటితో కాలం గడుపుతూ అనేకమంది ప్రజలు రోగాలకు గురవుతున్నారని ఆరోపించారు.సంక్షేమ పథకాలు పేరుతో ప్రజలను పక్కదోవ పట్టిస్తూ ఎన్నికల ప్రధాన అజెండాగా పాలకవర్గాలు రాజకీయాలు చేస్తున్నాయని భవిష్యత్తులో ప్రజా అవసరాలు తీర్చలేని ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాసంఘాల నాయకులు మంజునాథ్,బసాపురం గోపాల్,కరెంటు ఈరన్న,రతన్ సింగ్,తమ్మి రెడ్డి,గోపాల్ సింగ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

పవన్ పై విమర్శలు చేయడం మానుకోవాలి

విశాలాంధ్ర - పత్తికొండ : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై వైసీపీ నాయకులు విమర్శలు చేయడం మానుకోవాలని జనసేన నియోజకవర్గ ఇన్చార్జి సి.జి.రాజశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం జనసేన ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ కూడలి నుండి ర్యాలీ చేపట్టి నాలుగు స్తంభాల దగ్గర పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన స్థలాన్ని పసుపు నీళ్లతో కడిగి పవన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అవినీతి, అక్రమాలు పెరిగిపోయాయని విమర్శించారు. కొంతమంది వాలంటీర్లు ఒంటరి మహిళలను టార్గెట్ చేసుకొని వేధింపులకు గురి చేస్తున్నారని పవన్ కళ్యాణ్ మాట్లాడితే తప్పేంటని, దీనిని జీర్ణించుకోలేని వైసిపి నాయకులు పవన్ కళ్యాణ్ ని విమర్శిస్తూ, దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు.2024 ఎన్నికలలో వైసీపీని ఇంటికి సాగనంపడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందనే గ్రామస్థాయి వ్యవసాయ అధికారులు చిత్తశుద్ధితో పనిచేసే లక్ష్యాన్ని చేదించే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏడిఏ గిరీష్ బాబు అన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ శాఖగా సమావేశ హాల్లో గ్రామస్థాయి సహాయ వ్యవసాయ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ గిరీష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే లక్ష్యాన్ని ఛేదించేందుకు కృషి చేయాలని, ఎందుకు అలసట వహిస్తున్నారని పనితీరు పట్ల మండిపడ్డారు. ఏవైనా సమస్యలు ఉంటే పై అధికారులకు సమాచారం ఇవ్వాలని, పరిష్కరించుకొని విధులను సక్రమంగా నిర్వహించుకోవాల్సిన అవసరం తమపై ఉందన్నారు. గ్రామాల్లో వ్యవసాయంపై ఆధారపడి వేలకు వేలు పెట్టుబడులు పెట్టి రైతుల అప్పులు పాలు అవుతున్నారని, రైతులకు మంచి సలహాలు ఇచ్చే వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు వచ్చే విధంగా గ్రామస్థాయి అధికారులే కృషి చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖలో విధుల పట్ల ఎవరు కూడా భయపడాల్సిన అవసరం లేదని, తమకు అండగా నిలుస్తామని తెలియజేశారు. ఇక ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి అశోక్ కుమార్ రెడ్డి, ఎంపీఈవోలు, విఏఏ లు చాంద్,అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇన్సూరెన్స్ డబ్బు చెల్లించాలి

విశాలాంధ్ర - కౌతాళం : మండల పరిధిలోని 34 గ్రామాల తులకు ఆర్బికే సెంటర్లలో వారి పేర్లు నమోదైన ఇంతవరకు ఇన్సూరెన్స్ డబ్బులు జమ కా లేదు. కేవలం 199 మంది రైతులకు మాత్రమే ఇన్సూరెన్స్ మొత్తం రావడం విచారకరమన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ పాస్ బుక్ ఉన్న ప్రతి రైతుకు ఇన్సూరెన్స్ వర్తింపచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా దేవదాయ,ధర్మదాయకు సంబంధించిన భూములకు కవులు చేస్తున్న రైతుకి ఇన్సూరెన్స్ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. అలాగే నియోజకవర్గ శాసనసభ్యులు వై. బాలనాగిరెడ్డి వ్యవసాయ శాఖ మంత్రితో చర్చించి పాస్ బుక్ ఉన్న ప్రతి రైతుకు ఇన్సూరెన్స్ వర్తింప చేసేలా చూడాలని ఆయన కోరారు రైతులను ఆదుకోవాలని ఆయన డిమా ండ్ చేశారు. సిపిఐ మండల కార్యదర్శి ఈరన్న, రాముడు, నరసింహులు ,హనుమంతు, రాము పాల్గొన్నారు.

32వేలు అవినీతి...26 వేలు రికవరీ

విశాలాంధ్ర - కృష్ణగిరి : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చర్చ వేదిక ను నిర్వహించగా 32వేలు అవనీతి జరిగినట్లు వెల్లడైంది. 26వేలు రికవరీ చేసినట్లు డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన క్రిష్ణగిరి ఎంపీడీవో కార్యాలయం నందు ఉపాధి హామీ బహిరంగ చర్చ వేదిక నిర్వహించారు. చర్చ వేదికలో 15 గ్రామ పంచాయతీలకు గాను 32 వేల రూపాయలు అవినీతి జరిగినట్లు తేలిందన్నారు. వెంటనే 26 వేల రూపాయలు రికవరీ చేసినట్లు ఆయన తెలిపారు. మిగిలిన 6వేలు రికవరీ చేయవలసి ఉందన్నారు. మండలంలో 2022 -23 సంవత్సరానికి సంబంధించిన గ్రామీణ ఉపాధి పనులు, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ సంబంధించిన పనులు 9 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు ఆయన తెలిపారు. ఏడాది పాటు జరిగిన పనుల్లో చిన్న చిన్న పొరపాట్లతో 32 వేలు రికవరీ పడిందన్నారు. ఉపాధి పనుల్లో అవినీతికి పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీడి సలీమ్, ఉపాధి ఏపీడి లక్ష్మన్న, వివో సిద్ద లింగమూర్తి, ఎంపీడీవో విశ్వమోహన్ ఏపీవో షుగర్ ,మద్దిలేటి ,టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్అసిస్టెంట్లు, వివిధ గ్రామాల ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

విశాలాంధ్ర - కోడుమూరు : మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,వార్డు సభ్యులు ప్రజల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జెడ్పీటీసి బి రఘునాథరెడ్డి కోరారు. అధికారుల సమన్వయంతో గ్రామంలో ఏవైనా సమస్యలుంటే పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎంపీపీ రూతమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేదానికి ముఖ్య అతిథిగా జడ్పీటిసి రఘునాథరెడ్డి సమావేశంలో ముందుగా వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తమ శాఖల సమగ్ర నివేదికలను చదివి వినిపించారు. అనంతరం జడ్పీటిసి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అందరూ అధికారుల సమన్వయంతో ప్రజలందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని అందించేలా కృషి చేయాలన్నారు. అంతకుముందు తహసిల్దార్ జయన్న రెవెన్యూ శాఖ నివేదికపై మాట్లాడుతూ రైతులు భూముల రీ సర్వేకు సర్వేయింగ్ అధికారులకు సహకరించాలని కోరారు. మండలంలో ఇప్పటికే అమ్మడు గుంట్ల గ్రామంలో సర్వే పూర్తయిందని, ప్రస్తుతం పులకుర్తి,వర్కూరు గ్రామాల్లో సర్వే నిర్వహిస్తున్నామన్నారు. వివిధ శాఖల మండల స్థాయి అధికారులు ఎంఈఓ వసంతలక్ష్మి,ఏపీఎం పుష్పావతి, ఆర్ అండ్ బి ఏఈ సుజాత,ఏవో రవిప్రకాష్, ఏఎస్ఐ దుర్గాదేవి,ఈవో అజయ్ భాస్కర్,బిసి హాస్టల్ వార్డెన్ కనక లత,సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వార్డెన్ ప్రమీలను సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు : ఓర్వకల్లు బాలికలు,బాలుర వసతి గృహాలకు వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రమీల ను తక్షణమే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బాలుర వసతి గృహంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓర్వకల్లు సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలు విలయతాండవం చేస్తున్నారని అన్నారు. వసతి గృహ విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుండా, వ్యక్తిగత కార్యకలాపాలు నిర్వహించుకుంటూ, విద్యార్థులను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. వార్డెన్ ప్రమీల విధులు మరిచి, వ్యక్తిగత కార్యక్రమంలో మునిగి తేలితే,ఆమె బాధ్యతలు భర్త అనధికారికంగా నిర్వహిసున్నారని అన్నారు.వార్డెన్ వసతి గృహంలో అంతర్గత వ్యక్తుల ను నియమించుకోని,విద్యార్థులను భయపెట్టడమే కాక,విచక్షణా రహితంగా కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వంట మనుషులు కూడా ఒకరు విధులు నిర్వహించాల్సి ఉంటే,ఇంకొకరు ఉన్నారని అన్నారు. ఏఐఎస్ఎఫ్‌గా సమస్యలపై ప్రశ్నిస్తే, ఏఎస్‌డబ్ల్యూఓ మద్దిలేటి స్పందిస్తూ మీకు ఎలాంటి అధికారాలు లేవని, ప్రశ్నిస్తే మీపై కేసులు పెడతామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు.ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ మద్దిలేటి వార్డెన్ ల నుంచి లంచాలు తీసుకొని,ఒకే వార్డెన్‌కు రెండు మూడు హాస్టళ్లకు ఇంఛార్జ్ గా బాధ్యతలు ఇస్తున్నాడని అన్నారు. తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వీరిని సస్పెండ్ చేసి, వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వరుస ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు రాజు,నవదీప్,వినయ్,వలి,గోవర్దన్,జయకృష్ణ పాల్గొన్నారు.

18న రోప్ స్కిప్పింగ్ జిల్లా జట్ల ఎంపిక పోటీలు

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : బాలుర ఉన్నత పాఠశాల బి.క్యాంపు క్రీడా మైదానంలో జిల్లా రోప్ స్కిప్పింగ్ జట్ల కోసం ఎంపికలు ఈనెల 18న నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి అబ్దుల్ రహమాన్ తెలిపారు. ఎంపికలు 10,12,14,17,19 సంవత్సరాల లోపు విభాగంలో బాల బాలికలకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రతిభ చూపిన క్రీడాకారులని జిల్లా జట్లకు ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు పంపనున్నట్లు జిల్లా కార్యదర్శి అబ్దుల్ రెహమాన్ తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు ఫోటో,ఆధార్‌తో పాటు 30 రూపాయల ప్రవేశ రుసుము చెల్లించి నేరుగా హాజరు కావచ్చునని తెలిపారు.

ప్రైవేటు పాఠశాల ఫీజుల దోపిడీ అరికట్టాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండలంలో ఉన్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం విచ్చల విడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ తాలూకా కార్యదర్శి ఈరేష్ ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రమ్కైన పెద్దకడబూరులో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు ఏ తరగతికి ఎంత ఫీజు కేటాయించిందో తల్లిదండ్రులకు తెలియకుండా ప్రభుత్వం మభ్యపెడుతుందని విమర్శించారు. మండలంలోని ప్రైవేటు పాఠశాలు వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నా, అధికారులు చోద్యం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా మండల విద్యాధికారి ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు.జిల్లా విద్యాధికారి స్పందించి మండల విద్యాధికారిపై చర్యలు తీసుకోవాలని, అలాగే అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై గుర్తింపు రద్దు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని లేనిపక్షంలో విద్యార్థులను కలుపుకొని పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రవి, శివ, ప్రభాకర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

రజక వృత్తిదారుల సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : అనంతపురం నగరంలో జరిగే ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సమైక్య రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని శుక్రవారం సీపీఐ కార్యాలయంలో చేతివృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి కారన్న, రజక వృత్తిదారుల సమస్య జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మిరెడ్డి,సిపిఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్, రజక సంఘం పట్టణ నాయకులు హుసేని,రవి చేతుల మీదుగా గోడ పత్రికలను విడుదల చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కారన్న మాట్లాడుతూ కేంద్రంలో,రాష్ట్రంలో పాలకులు అధికారంలోకి రావడానికి రజక వృత్తిదారులు జీవితాలలో మార్పు తెస్తామని అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించారని రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి 56 వృత్తుల కుల కార్పొరేషన్లను ఏర్పాటు చేసి చైర్మన్‌లను డైరెక్టర్లను నియమించినప్పటికీ నిధులు కేటాయించకుండా కాలయాపన చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు.రజకులు ఉపాధి కోల్పోయి పట్టణాలు నగరాలకు వలస వెళ్లి అక్కడ కూడా నివసించడానికి అద్దె ఇళ్లల్లో నివాసం ఉంటూ ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్నామని మండిపడ్డారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రజకులను ఆదుకోకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాలకు హెచ్చరించారు. అనంతపురంలో జరిగే సదస్సుకు రజకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయలని కోరారు.